RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 02 మంగళవారం సంపుటి : 28 సంచిక : 158

# సంక్షేమం అభివృద్ధిలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందుంటుంది

## - ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

అగ్ని న్యూస్,మార్కాపురం: సంక్షేమం అభివృద్ధిలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందుంటుందనీ మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు.మండలంలో దరిమడుగు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఒక పండగ వాతావరణంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీకార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ స్వయంగా పింఛన్ దారుల ఇంటికి వెళ్లి పెంచిన పెన్షన్లు 4 వేలు ఏప్రిల్, మే,జూన్ నెలలకు కలిపి 3వేలు మొత్తంగా రూ.7000, దివ్యాంగులకు రూ.6000 కిడ్నీ బాధితులకు రూ.10,000 ఇంటింటికి తిరిగి పింఛన్ పంపిణి చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.పింఛన్ దారులకు చెప్పిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం డివిజనల్ అధికారి బివియన్ సాయికుమార్, ఎంపీడీవో తోట చందన, పంచాయతీ రాజ్ ఏఈ ఎంవీ మోహన్ రాజ్ , పంచాయతి కార్యదర్శి నారాయణరెడ్డి, సచివాలయం సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు మార్కాపురం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున్, రాష్ట్ర నాయకులు దూదేకుల మస్తానయ్య, మాలపాటి వెంకటరెడ్డి, జవ్వాజి వెంకట రామంజుల రెడ్డి జవ్వాజి కృష్ణారెడ్డి జవ్వాజి మల్లికార్జున్ రెడ్డి,ముదిరెడ్డి అశోక్ రెడ్డి, నల్లరెడ్డి కృష్ణారెడ్డి, నల్లారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, గుమ్మ నాగార్జున, గుమ్మ గంగరాజు, జనసేన పార్టీ నాయకులు దూదేకుల చిన్న కసిం, దూదేకుల ఖాజావలి పాల్గొన్నారు.



# సానికవరం గ్రామంలో పింఛన్ పండుగ



2లో

# ప్రతి ఒక్కరికి మంచి చేయాలనే సంకల్పమే కూటమి లక్ష్యం

## - గిద్దలూరు లో పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముత్తుముల



అగ్ని న్యూస్,గిద్దలూరు: ప్రతి ఒక్కరికి మంచి చేయాలనే సంకల్పమే కూటమి లక్ష్యమని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. నగర పంచాయతీలోని ఏబీఎం పాలెం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కొక్క లబ్ధిదారుడికి రూ. 7వేలు అందిస్తున్నట్లు తెలిపారు.

# వైసీపీ నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు కు మాతృ వియోగం

## - కాశమ్మ మృతికి నివాళులు అర్పించిన వైసీపీ ఇంచార్జి అన్నా



2లో

## సానికవరం గ్రామంలో పింఛన్ పండుగ

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: నియోజకవర్గంలో ఉదయం 6 గంటల నుండే మొదలైన ఎన్ టీ ఆర్ భరోసా పింఛన్ పండుగ పంపిణి కార్యక్రమం ప్రారంభమైంది. పెద్దారవీడు మండలం సానికవరం గ్రామంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు స్వయంగా పింఛన్ దారుల ఇంటికి వెళ్లి పెంచిన పెన్షన్లు 4వేలు ఏప్రిల్, మే, జూన్ నెలలకు కలిపి 3వేలు మొత్తంగా రూ.7000/-, దివ్యాంగులకు రూ.6000/-, కిడ్నీ బాధితులకు రూ.10,000/-, శాశ్వత వికలాంగులకు రూ.15,000/- ఇంటింటికితిరిగి పింఛన్ పంపిణి చేశారు. అనంతరం చంద్రబాబు,పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పింఛన్ దారులు పాలాభిషేకం చేశారు. పింఛన్ దారులకు చెప్పిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ధన్యవాదములు తెలిపారు. సంక్షేమం అభివృద్ధిలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందుంటుందని ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు కు మాతృ వియోగం

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,పొదిలి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పొదిలికి చెందిన శ్రావణి వెంకటేశ్వర్లు మాతృమూర్తి శ్రావణి కాశమ్మ మృతి చెందగా విషయం తెలుసుకున్న మార్కాపురం వైసీపీ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆమె మృతికి నివాళులు అర్పించారు. సోమవారం పొదిలి పట్టణంలోని శ్రావణి ఎస్టేట్ నందు శ్రావణి కాశమ్మ మృతదేహానికి అన్నా రాంబాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# సామాజిక ఫింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని 7 వ వార్డు లో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఫింఛన్ పెంచి ఇస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల హామీలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున, కనిగిరి బాల వెంకటరమణ,డాక్టర్ మౌలాలి, కొప్పుల శ్రీనివాసులు, ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలో 33 వార్డులో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామి రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నాలికొండయ్య యాదవ్ ఆధ్వర్యంలో వార్డులోని ప్రతి ఇంటికి తిరిగి స్వయంగా లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కందుల రామిరెడ్డి మాట్లాడుతూ పెన్షన్ దారులకు చెప్పిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది టిడిపి నాయకులు పిక్కిలి రామాంజనేయులు, కందుల మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫింఛన్ పంపిణీ చేసిన సబ్ కలెక్టర్ రాహుల్



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని చింతకుంట్ల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సబ్ కలెక్టర్ రాహుల్ మీనా పంపిణీ చేశారు. ప్రభుత్వం ఇంటివద్దనే ఫింఛన్ పంపిణీ చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో తోట చందన తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన బీజేపీ నేత కృష్ణారావు



అగ్ని న్యూస్,మార్కాపురం: ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమం మార్కాపురం మున్సిపాలిటీ 58 బూతు లో మార్కాపురం బిజెపి అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు ప్రారంభించారు. ఒక్కొక్కరికి పింఛన్ దారులకి 7000 రూపాయల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఓర్సు శ్రీకాంత్, సుబ్బు ,బిజెపి బూత్ అధ్యక్షులు రవికుమార్ తదితరులు పాల్గొని ఇంటింటికి తిరిగి పింఛన్ నగదును లబ్ధిదారులకు అందజేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన టీడీపీ నేత కొప్పుల



అగ్ని న్యూస్,మార్కాపురం: ఆంధ్రప్రదేశ్లో పింఛన్ల పండుగ ప్రారంభమైంది. ఎన్టీఆర్ భరోసాగా 7000 రూపాయలు పంపిణీ చేశారు.మార్కాపురం శాసనసభ్యులు నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం పట్టణంలోని 16 బ్లాక్ లో గల భగత్ సింగ్ కాలనీ లో పట్టణ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జి కొప్పుల శ్రీనివాసులు,16 బ్లాక్ అధ్యక్షులు ధనంకుల హరిబాబు యాదవ్ ఆధ్వర్యంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పంట చిన్న సుబ్బారావు, కొమెరా ఏడుకొండలు, పోన్న తోట శ్రీనివాస్ ఆచారి, కోసన రత్నాకర్, కాలంగి లక్ష్మణ్, గోమసాని పెద్ద వెంకటేశ్వర్లు, గోమసాని చిన్న వెంకటేశ్వర్లు,పంట వెంకటసుబ్బయ్య, కాయకాకుల బాలు ,16వ బ్లాక్ జనసేన ఇంచార్జి జెక్కి వెంకటేశ్వర్లు,టిడిపి, జనసేన,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మధుసూదన్ యాదవ్

అగ్ని న్యూస్,గిద్దలూరు: సంజీవరాయుని పేట లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో యన్టీఆర్ భరోసా పథకం క్రింద పెంచిన పింఛను నగదును జడ్పీటీసీ సభ్యులు బుడత మధుసూదన్ యాదవ్ లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ పై నాయకులకు సమాచారం ఇవ్వని వీఆర్వో



అగ్ని న్యూస్,గిద్దలూరు: రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు పెన్షన్ పంపిణీలో నాయకులు కార్యకర్తలు కూడా పాల్గొనాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అయితే కొందరు సచివాలయ సిబ్బంది అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తూ పెన్షన్ పంపిణీ గురించి నాయకులకు సమాచారం ఇవ్వకుండానే పెన్షన్ పంపిణీ చేయడం గమనార్హం. నగర పంచాయతీలోని రాచర్ల రహదారిలో తెదేపా నాయకులకు సమాచారం ఇవ్వకుండా వీఆర్వో భూపని రజిత లబ్దిదారులకు నగదు పంపిణీ చేశారు. అంతేగాక సచివాలయ ఉద్యోగి నిబంధనలకు విరుద్ధంగా ఓ చోట కూర్చొని వాలంటీర్ ద్వారా పింఛను నగదు పంపిణీ చేయడం విమర్శలకు తావిచ్చింది.

## సి యం చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం



అగ్ని న్యూస్, గిద్దలూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు గిద్దలూర్ శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశల మేరకు ఉయ్యాలవాడ గ్రామ పంచాయతీ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాల అభిషేకం నిర్వహించారు. మండల టీడీపీ నాయకులు ఉయ్యాలవాడ మాజీ సర్పంచ్ బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్, ఉయ్యాలవాడ గ్రామ పంచాయతీలో ఉయ్యాలవాడ, సురేపల్లె , అంకానాంపల్లె, సింగంపల్లె ,లింగపురం, గ్రామాల్లో సచివాలయం ఉద్యోగస్తులతో కలిసి ఎన్టీఆర్ భరోసా పెంచన్ లబ్దిదారులకు గిద్దలూర్ మండల టీడీపీ నాయకులు ఉయ్యాలవాడ మాజీ సర్పంచ్ బోధనబోయిన గోపాల కృష్ణ యాదవ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో గిద్దలూర్ మండల టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్ ,ఉయ్యాలవాడ గ్రామ పంచాయతీ టీడీపీ అధ్యక్షుడు మౌలాలి ,శీను ,ముఖ్య టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో అవినీతిపై విచారణ చేయించాలి

### ప్రకాశం జిల్లాలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలి

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను కలిసిన జీవీ రెడ్డి




అగ్ని న్యూస్, మార్కాపురం: జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి రిమ్స్, మార్కాపురం జిల్లా ఏరియా వైద్యశాల కనిగిరి, గిద్దలూరు, ఎర్రగొండపాలెం హాస్పిటల్ లో కనీస వసతులు లేక ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి శనివారం భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ విజయవాడ జిల్లా ఇన్చార్జి జీవి రెడ్డి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. పలు విషయాలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు ఈ సందర్భంగా. ప్రకాశం జిల్లా వైద్యశాలలో జరిగే అవినీతి గురించి వారికి వివరించి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కనిగిరి ప్రాంతంలో ఫ్లోరైడ్ బాధితులు ఎక్కువగా ఉండటం వలన సి ఎస్ పురం మండలంలో డయాలసిస్ సెంటర్ లేకపోవడం వల్ల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి డయాలసిస్ చేసుకోవడం ఇబ్బందిగా ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఆయనను కోరారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సానుకూలంగా స్పందించి వైద్యశాలలో ఎక్కడైతే అవినీతి జరిగిందో వాటన్నిటిని విచారణ చేయించే మార్గం చేస్తానన్నారు. వైద్యశాలలో అన్ని సౌకర్యాలు కల్పించి ప్రజలకు అన్ని విధాలుగా హాస్పటల్లో కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా వైద్యం అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వైద్యశాలలకు వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపైన ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలానే ప్రభుత్వ హాస్పిటల్స్ లలో పనిచేసే డాక్టర్లు అందరూ కూడా ప్రైవేట్ ప్రాక్టీస్ ద్వారా ప్రభుత్వ హాస్పిటల్స్ ని నిర్వీర్యం చేస్తున్నారని వాటిపై కూడా దృష్టి సారించి ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండేటట్లు చూడాలని జీవి రెడ్డి మంత్రిని కోరారు.మార్కాపురం ప్రాంతంలో మెడికల్ కాలేజ్ ని సందర్శించాలని అడుగగా సానుకూలంగా స్పందించి త్వరలోనే ఏర్పాట్లు చేసుకుని ఖచ్చితంగా మార్కాపురం వస్తానన్నారని జీవి రెడ్డి తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## డయేరియా పై అవగాహన కల్పించిన పొదిలి కమీషనర్







అగ్ని న్యూస్,పొదిలి: నేతపాలెంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డయేరియా పై అవగాహన సదస్సులో పొదిలి నగర పంచాయితీ కమీషనర్ ఎల్. చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరు డయేరియా పై అవగాహన కలిగి ఉండాలని, వాంతులు, మోషన్స్ ద్వారా శరీరం క్షీణించి సరియైన సమయంలో వైద్యం అందించక పోతే మనిషి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని తెలియజేశారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కొరారు. మంచినీరు శుభ్రపరుచుకొని త్రాగాలని,వర్షపు నీరు నిల్వ ఉండకుండా చుడాలని, చెత్త ను ఎక్కడంటే అక్కడ పడేయకుండా చెత్త కుండీల లో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు శరత్ చంద్ర, ఏఎన్ఎమ్ లు,ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి హత్య



అగ్ని న్యూస్,మార్కాపురం: వృద్ధురాలు దారుణ హత్యకు గురైన ఘటన మండలంలోని వేములకోట గ్రామంలో సోమవారం తెల్లారుజామును చోటుచేసుకుంది. అందిన వివరముల ప్రకారం వేములకోట గ్రామానికి చెందిన కన్నె సాని నారాయణమ్మ (60) ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఆమె అల్లుడు రాళ్ళ గుంటి శ్రీను ఆదివారం అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి నిద్రిస్తున్న కన్నె సాని నారాయణమ్మ గొంతును కత్తితో కోసి హతమార్చాడు. ఇదే వ్యక్తి గత ఏడాది క్రితం మృతురాలి కుమార్తెను సైతం రోకలిబండతో తలపై మోది హత్య చేశాడు. అప్పుడే ఒక సైకోలా మారి మీ కుటుంబంలో అందరిని చంపడం ఖాయమని మిగతా కుటుంబ సభ్యులను హెచ్చరించి భయభ్రాంతులకు గురి చేసి వెళ్ళాడు. తీరా సోమవారం తెల్లారి జామున వేములకోట గ్రామానికి వచ్చిన శ్రీను నారాయణమ్మ నిద్రిస్తున్న ఇంట్లోకి వెళ్లి తన వెంట తెచ్చుకున్న కత్తితో ఆమె గొంతును కోసి హత్య చేశాడు. అంతటితో ఆగకుండా హైదరాబాదులో నివాసం ఉంటున్న మృతురాలి మూడో కుమారుడైన శేషావలికి ఫోన్ చేసి మీ అమ్మను కత్తితో గొంతు కోసి చంపేశానని రక్తపు మడుగులో పడి ఉందని వచ్చి చూసుకో అంటూ చెప్పాడు. దీంతో అతను హుటాహుటిన ఘటన గురించి మిగిలిన కుటుంబ సభ్యులకు తెలుపుగా వారి ఇంట్లోకి వెళ్లి చూడగానే అప్పటికే నారాయణమ్మ మృతి చెంది ఉంది. ఘటన గురించి సమాచారం అందుకున్న మార్కాపురం డి.ఎస్.పి బాలసుందర్రావు, సిఐ ఆవుల వెంకటేశ్వర్లు, గ్రామీణ ఎస్ఐ వెంకటేశ్వర నాయక్ హుటాహుటిన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి స్థానికుల నుండి వివరాలు సేకరించారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ ఏ ఎస్ ఐ శ్రీధర్ బాబు, క్లూస్ టీం డ్రగ్స్ కార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులు పద్ధతులు మార్చుకోవాలి


**- ఎమ్మెల్యే తాటిపర్తి**




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: రాజ్యాంగబద్ధంగా తాను శాసనసభ్యుడిగా ఎన్నికయ్యానని కానీ తనకు తెలియకుండా నియోజకవర్గంలో కార్యక్రమాలు నిర్వహించడం చట్ట వ్యతిరేక చర్య అని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ విమర్శించారు. పట్టణంలోని ఆయన కార్యాలయంలో సోమవారం మాట్లాడుతూ కేవలం ఇన్చార్జి అడుగులకు మడుగు లొత్తడం దారుణ మన్నారు.నాయకులు కేవలం ఐదు సంవత్సరాలు పాలిస్తారని కానీ 58 సంవత్సరాల పాటు బాధ్యతలు నిర్వహించవలసిన అధికారులు ఇంచార్జి మెప్పు కోసం క్రింది స్థాయి ఉద్యోగులను ఇబ్బందులు గురి చేయటం వారి ఉసురు పోసుకోవడమే అన్నారు. గతంలో తమ ప్రభుత్వంలో పార్టీలు కుల మతాలకు అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్రతి సంక్షేమ పథకాన్ని నేరుగా అందజేశామని కానీ ప్రస్తుతం ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను తెదేపా కార్యకర్తలతో పంచిపెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. తెదేపా పనితీరు కేవలం 28 రోజులలోనే తెలిసిపోయిందని కార్యకర్తలకు పంచిపెట్టు దాచిపెట్టు అన్న రీతిలో గతంలో జన్మభూమి కమిటీలు పనిచేశాయని అదే రీతిలో ప్రస్తుతం పనిచేస్తుందన్నారు ప్రస్తుతం ఇన్చార్జిగా ఉన్న వారు అధికారులకు ఫోన్లు చేయడం మీటింగులు పెట్టడం ఎంతవరకు న్యాయబద్ధమని అధికారులను బెదిరింపులు గురి చేయటం వారి పనితీరుకు నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు.పది పన్నెండు సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న చిరుద్యోగులను రాజీనామాలు చేయాలని బెదిరించడం లేనిచో వారిపై కేసులు పెడతామని అధికారులతో చెప్పించడం ఈ ప్రభుత్వంలో మాత్రమే చెల్లిందన్నారు. న్యాయబద్ధంగా రాష్ట్రంలో ఉన్న రెండు లక్షల 52,000 మంది వాలంటీర్లతో పెన్షన్లను అందించవలసింది పోయి తెదేపా కార్యకర్తలతో పెన్షన్లను మంజూరు చేయిస్తున్నారంటే భవిష్యత్తులో రాష్ట్రం పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతుందన్నారు. అసలు ప్రభుత్వ ధనాన్ని అధికారులతో కాక ప్రైవేటు వ్యక్తుల ద్వారా పంపిణీ చేయటం న్యాయమేనా అంటూ ఆయన ప్రశ్నించారు. ప్రస్తుత ఇన్చార్జికి అనుగుణంగా అధికారులు సైతం అర్థం చేసుకోవాలని నాయకులు వస్తుంటారు పోతుంటారు కానీ న్యాయబద్ధంగా అధికారులు విధులు నిర్వహించాలని కోరారు. పై స్థాయి అధికారులు చేస్తున్న తప్పిదం వల్ల క్రింది స్థాయి చిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని అధికారులు గుర్తు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో డీలర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు వెలుగు అధికారులు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను సంబంధిత సర్పంచ్ లతో సంబంధం లేకుండా తొలగించడానికి ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నారని అసలు ఈ అధికారాలు ఇన్చార్జికి ఎవరిచ్చారు అంటూ ఆయన అన్నారు. డబ్బులు ఇస్తేనే వారి ఉద్యోగాలు నిలబడతాయంటూ కొందరు సంబంధిత చిరు ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ పద్ధతులు మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి బలమైన పార్టీ అని కేవలం తాము సంయమనం పాటిస్తున్నామని అధికార పక్షానికి సహకారం అందజేస్తామని తేడా వస్తే మాత్రం ఎంత దూరమైనా వెళ్లడానికి వెనుకాడమని ఆయన అన్నారు. పసుపు బిళ్ళలు ఉంటేనే పనులు చేస్తామంటూ అధికారులు మెలిక పెడితే తాము చేయవలసిన పనులు తాము చేపడతామన్నారు. గతంలో వలే అర్హులైన ప్రతి ఒక్కరికి అధికారపక్షం పనులు సంక్షేమ పథకాలు అందజేయాలని అలా కాక కార్యకర్తలను ఇబ్బందులు పెడితే మాత్రం సహించేది లేదని ఆయన తెలియజేశారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరు భయపడవలసిన పనిలేదని మీ ముందు తాను ఉంటానని తేడా వస్తే ఎంత దూరమైనా వెళ్లడానికి తాను ఉంటానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రామావత్ అరుణ భాయ్, మండల కన్వీనర్ కే సి హెచ్ ఓబుల్ రెడ్డి, నాయకులు మార్తాల సుబ్బారెడ్డి జబీబుల్లా ఇతరులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఇచ్చిన ప్రతీ వాగ్దానాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుంది




అగ్ని న్యూస్,మార్కాపురం: ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి  నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి  కొణిదెల పవన్ కళ్యాణ్  ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్  ఇమ్మడి కాశీనాథ్ మార్కాపురం పట్టణం 21వ వార్డు నందు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం 3,000 రూపాయలు ఉన్న వృద్ధులు, వితంతువుల పెన్షన్లను ఒకేసారి 4,000 రూపాయలకు పెంచారని, అదే విధంగా గత మూడు నెలల నుండి ఉన్న బకాయిలు మొత్తం కలిపి 7,000 రూపాయలు పంపిణీ చెయ్యడం, అలాగే 4,000 రూపాయలు ఉన్న వికలాంగుల పెన్షన్లను 6,000 రూపాయలకు పెంచడం ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, తిరుపతయ్య, మట్టం.శ్రీనివాసులు, ఇ.శ్రీనివాసులు, ఇ.పిచ్చయ్య, అనిల్ సింగ్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## తువ్వపాడులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం



అగ్ని న్యూస్,కొనకనమెట్ల:  మండలంలోని తువ్వపాడు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు మోరబోయిన బాబురావు ఆధ్వర్యంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్ దారులకు చెప్పిన మాట నిలబెట్టుకొని 3000 రూపాయలు నుండి 4000 పెంచి ప్రకటించిన మూడు నెలల నుంచి వెయ్యి రూపాయలు చొప్పున 7000 రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని ఈ కార్యక్రమంలో మేము పాల్గొనడం స్వయంగా ఇంటింటికి వెళ్లి అవ్వాతాతలకు దివ్యాంగులకి పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.




## తర్లుపాడు మండలం లోని అన్ని గ్రామాల్లో యన్ టి ఆర్ భరోసా పెన్షన్ లు పంపిణీ



అగ్ని న్యూస్, తర్లుపాడు: మండలం లోని అన్ని గ్రామాల్లో పెంచిన పెన్షన్ లు టీడీపీ జనసేన బీజేపీ పార్టీ శ్రేణులు యన్ టి ఆర్ భరోసా పెన్షన్ లు 4000/- తో పాటు మూడు నెలలో 1000/- రూపాయలతో కలిపి 7000/- రూపాయలను టిడిపి మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి,ఎంపీడీ చంద్రశేఖర్, ఏపీయమ్ పిచ్చయ్య సచివాలయ సిబ్బంది చేతులు మీదుగా పంపిణీ చేశారు. నాగేళ్లముడుపులో టీడీపీ నాయకులు పెద్ది రాజు, బుడ్డయ్య, తుమ్మలచెరువు లో బొంబాయ్ వలి చేతులు, మరియు నాలి బాలయ్య చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు గౌతుకట్ల సుబ్బయ్య, మండల యూత్ అధ్యక్షులు మేకల వెంకట్, టీడీపీ సీనియర్ నాయకులు కాలంగి శ్రీనివాసులు, కార్యదర్శి ఈర్ల కాశయ్య, మాజీ కోప్షన్ షేక్ అఫ్రోజ్, యూత్ ఉపాధ్యక్షులు షేక్ ఖైరు,బూత్ మెంబర్ షేక్ ఖాసీంవలి,మాజీ ఏఎంసి గౌరవ అధ్యక్షులు గోసు వెంకటేశ్వర్లు,షేక్ వనం బాషా,జనసేన నాయకులు గుంటూ రత్న కుమార్, సూరే సువర్ణ,టిడిపి నాయకులు కుందురు చిన్న కాశీరెడ్డి, వెన్నా వెంకటరెడ్డి, ఎర్వ వెంకటరెడ్డి,వెన్నా రాజారాం రెడ్డి, అంగిరేకుల బాలకోటయ్య,దొడ్డా సుబ్బా రెడ్డి,పొదిలి వెంకటేశ్వర్లు, ఈర్ల శ్రీనివాసులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా అవ్వా తాతలకు ఒక వరం

### - మాజీ సర్పంచ్ మట్టం

అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని కె కొత్తపల్లి గ్రామంలో సోమవారం సచివాలయం సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 4000 రూపాయలు తో పాటు మూడు నెలల్లో వెయ్యి రూపాయలతో కలిపి 7000 రూపాయలు అందజేయడం జరిగింది. ప్రతి ఇంటికి తిరిగి స్వయంగా అవ్వా తాతలకు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని మట్టం వెంకటేశ్వర్లు తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు సుబ్బిశెట్టి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తంగిరాలపల్లిలో పెన్షన్ పంపిణీ

అగ్ని న్యూస్,పెద్దారావీడు: మండలం తంగిరాలపల్లి గ్రామ పంచాయతీ లో స్థానిక సచివాలయం వద్ద ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పెరిగిన పెన్షన్7000/6000/10000 ప్రకారం గ్రామ టిడిపి కార్యకర్తల ద్వారా సచివాలయ సిబ్బందితో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# బోడపాడు లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన టిడిపి శ్రేణులు




అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంకొని బోడపాడు గ్రామంలో టిడిపి నాయకులు బొగ్గు శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకొని సోమవారం ప్రతి అవ్వ తాతలకు దివ్యాంగులకు పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని ఈ కార్యక్రమంలో మేము పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పంచాయతీ కార్యదర్శి దిలీప్ రెడ్డి, టిడిపి నాయకులు పరమేష్ రెడ్డి చైతన్య, కోటి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు



అగ్ని న్యూస్, మార్కాపురం: నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని జిల్లా వనరుల కేంద్రం డీ.డీ.ఏ యస్.రామ్ మోహన్ హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని విత్తనకేంద్రాలు, ఎరువుల దుకాణాలలో జిల్లా వనరుల కేంద్రం డీ డీ.ఏ యస్.రామ్ మోహన్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గాయత్రి ట్రేడర్స్ దుకాణం నందు ప్రభుత్వ నిబంధనల మేరకు, అమ్మకలకు సంబంధించిన సరైన అనుమతి పత్రాలు పీ.సి (సోర్స్) లేనందున 3.16 లక్షల విలువైన విత్తనాల అమ్మకాలను, శ్రీ హరి దుకాణంలోని 29, 750 రూపాయల అమ్మకాలను నిలిపివేయడం జరిగింది. విత్తన, పురుగు మందుల కేంద్ర దుకాణాల యజమానులు ఎప్పటికప్పుడు వారి వద్ద ఉన్న ఎరువులు, విత్తనాల, వివరాలను రేట్లను చూపించే, స్టాక్ బోర్డ్ నిర్వహణ సక్రమంగా ఉండాలని తెలియజేసారు. ప్రభుత్వ అనుమతి కలిగిన నాణ్యమైన విత్తనాలను, ఎరువులను రైతులకు అమ్మాలని, అమ్మకపు వివరాలను రికార్డ్ నందు పొందు పరిచి, ఆ రైతులకు రసీదులు ఇవ్వాలని ఆయన తెలియజేశారు. అలా లేని యెడల వారిపై శాకా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో మార్కాపురం ఏ.డీ.ఏ డీ.బాలాజీ నాయక్, ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు, బీ.టీ.యం సురేఖ పాల్గొన్నారు.



## వాసవి విజన్ క్లబ్ ఆధ్వర్యంలో చార్టెడ్ అకౌంట్ంట్స్,డాక్టర్స్ డే



అగ్ని న్యూస్, మార్కాపురం: చార్టెడ్ అకౌంట్ంట్స్ డే, డాక్టర్స్ డే సందర్భముగా మార్కాపురం వాసవి విజన్ క్లబ్ ఆధ్వర్యంలో చార్టెడ్ అకౌంటెంట్ గోనుగుంట్ల అజయ్, డాక్టర్స్ డే సందర్భముగా యర్రగొండపాలెం గవర్నమెంట్ డాక్టర్, మార్కాపురం జననీ నర్సింగ్ హెూమ్, డాక్టర్ లక్ష్మీ చైతన్య సుధా లను శాలువాలతో సత్కరించి, మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమమునకు ప్రెసిడెంట్ చినమనగొండ శివ కుమార్, రీజినల్ చైర్పర్సన్ పోలేపల్లి వెంకటలక్ష్మీనారాయణ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంగిశెట్టి కిరణ్ కుమార్, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వెలుగూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మీడియా ప్రతినిధుల మీద భౌతిక దాడులు హేయమైన చర్య



అగ్ని న్యూస్, గిద్దలూరు: స్వతంత్ర న్యూస్ రిపోర్టర్ సత్యనారాయణ మీద భౌతిక దాడి చేసి గాయ పరచడం హేయమైన చర్య అని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. దాడి విషయం తెలుసుకున్న నాయకులు గిద్దలూరు గవర్నమెంట్ హాస్పిటల్ వెళ్లి వారిని పరామర్శించారు. వారికి అందుతున్న వైద్యం అడిగి తెలుసుకొని వారికి సరి అయిన వైద్యం అందేలా చూడాలని వైద్యులని కోరారు. ఈ కార్య క్రమం లో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు,జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ,గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ మాట్లాడుతూ భౌతిక దాడులు చేయడం సమంజసం కాదనీ ఏవైనా సమస్యలు ఉంటే సంప్రదింపులు ద్వారా పరిష్కరించుకోవాలని,మనం నాగరిక సమాజం లో ఉంటూ పగలు, ప్రతీకారంతో జీవంచడం శాంతి భద్రతలకు ఆటంక మంచి పద్ధతి కాదు అని, ఇటువంటి దాడుల భవిష్యత్తులో జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని,పోలీస్ డిపార్ట్మెంట్ ను కలసి కోరుతామని చెప్పడం జరిగింది. భారతీయ జనతా పార్టీ ఎల్లవేళలా ప్రజలు అందరూ శాంతి వంతంగా జీవించాలని కోరుకుంటుంది అని తెలిపారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)